## క్లుప్తంగా

### శాకాంబరి అలంకరణలో అమ్మవారు



పెబ్బేరు రూరల్: ఆషాఢ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని పెబ్బేరు మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు శాకాంబరీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అందించిన కూరగాయలతో ఆలయ అర్చకులు అమ్మవారిని అలంకరించారు. ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు రాధిక, కవిత, విజయలక్ష్మి, నిర్మల, లక్ష్మి, రమాదేవి, గీత, శ్రీదేవి, సుమలత, ప్రశాంతి, దీపిక, రవళి, ప్రవంతి పాల్గొన్నారు.

### పింగళి వెంకయ్యకు నివాళి



వనపర్తిటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నరసింహశర్మ, మండ్ల దేవన్న నాయుడు, బాలేమియా, వెంకటస్వామి, శివుడు, రవీందర్ గౌడ్, శ్రీనివాసులు, ఉమామహేశ్వర్‌రెడ్డి, బిచ్చారెడ్డి, కృష్ణయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన అవసరం

పెబ్బేరు రూరల్: నూతన చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని సూగూరులో రోడ్డు భద్రత, చట్టాలు, సైబర్ నేరాల కొత్త చట్టాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలతో క్షణికావేశానికి లోనై నేరాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. దానివల్ల చోరీలు, చిన్న గొడవలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో సితార వెంకటేశ్వర్లు, శన్ముఖి, విష్ణు, వెంకటేష్, నందీశ్వర్, నరసింహ, రాజు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



వనపర్తిటౌన్: గతంలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన వీధి దీపాలు పని చేయడం లేదని, కొన్ని కాలనీల్లో స్తంభాలకు లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ నాయకులతో కలిసి పుర కమిషనర్ పూర్ణచందర్‌కు వినతిపత్రం అందజేశారు. వర్షాల కారణంగా ఇళ్ల మధ్య ఖాళీగా ఉన్న స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని, దీంతో దోమలు అధికమయ్యి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో సుమిత్రమ్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, రాయన్న సాగర్, కవిత యాదవ్, సరోజయాదవ్, కొమ్ము సామేల్, బాబురావు, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలి

మదనాపురం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం తహసీల్దార్‌కు ఆపార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకులు రాజు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కురుమయ్య, శేషన్న, బుచ్చన్న, మధు, లక్ష్మి తదితరులు ఉన్నారు.

### పైప్‌లైన్ ఏర్పాటుకు వినతి

ఆత్మకూర్: మండలంలోని దేవరపల్లి 94వ గేటు వద్ద పడమర నుంచి తూర్పు దిక్కు తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరపల్లి గ్రామస్తులు దక్షిణ రైల్వే అధికారి రాంప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. తాగునీటి కోసం గ్రామస్తులు చాల ఇబ్బంది పడుతున్నారని, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని రైల్వే అధికారులకు విన్నవించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే అధికారులు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సురేష్ తదితరులు ఉన్నారు.



మస్తీపురంలో ఇంటి ముందున్న తొట్టిలోని నీటిని పారబోయిస్తున్న డీపీఓ రమణమూర్తి



కొత్తకోటలో డ్రై డే నిర్వహిస్తున్న కమిషనర్ సూర్యకుమార్, చైర్‌పర్సన్ సుకేశిని

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

అమరచింత: పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్ప, చైర్‌పర్సన్ మంగమ్మ కోరారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆరో వార్డులోని కాలనీల్లో పర్యటించి ఏపుగా పెరుగుతున్న గడ్డిని తొలగించే పనులను మున్సిపల్ కార్మికులతో చేయించారు.

**పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వద్దు**

పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం చూపే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని డీపీఓ రమణమూర్తి హెచ్చరించారు మండలంలోని మస్తీపురంలో శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు అధికంగా ఉంటాయని, వీటిని నివారించే పనుల్లో పంచాయతీ కార్యదర్శులు ముందుండాలన్నారు. మురుగుకాల్వల శుభ్రత, రహదారులపై తడి, పొడి చెత్త పారవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుని రోగాలను తరిమేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రిరవికుమార్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా 7వ వార్డులో కౌన్సిలర్ నాగలక్ష్మినాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. వర్షాల కారణంగా నివాసాల పరిసరాల్లో నిలిచిన నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.



ఆత్మకూర్‌లో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ గాయత్రి, కమిషనర్ నాగరాజు, వైస్‌చైర్మన్

**జ్వర పీడితుల సర్వే**

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి, మంగళ్లపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ జ్వర పీడితుల సర్వే, అనుమానితుల నుంచి రక్తాన్ని సేకరించారు. నిల్వనీటితో రోగాలు సంభవిస్తాయని, వారానికి ఒక్కసారి నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని ప్రజలకు సూచించారు. నిల్వ నీటిలో అబ్బేట్ ద్రావాణాన్ని పిచికారీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, రాంచందర్, శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బోజ్యానాయక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: సీజన్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తకోట మున్సిపల్ కమిషనర్ ఎస్ఎన్ సూర్యకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మహేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశినితో కలిసి కమిషనర్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాలనీలోని ఇళ్ల మధ్య చేరిన మురుగు నీటిపై ఈగలు, దోమలు చేరకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

**సీజనల్ వ్యాధులతో అప్రమత్తం**

పెబ్బేరు రూరల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రాంపురం గ్రామంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ, ఏఎల్ఓ టీంతో కలిసి ఆంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ హౌజ్‌లు, పాతటైర్లు, డబ్బాల్లో ఉన్న నీటి నిల్వలను పారపోశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటమ్మ, ఆంటీ లార్వా టీం సభ్యులు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



పాన్‌గల్ మండలం మంగళ్లపల్లిలో..



రాంపురంలో..



అమరచింతలో ప్రత్యేక అధికారి లక్ష్మప్ప

# కేఎల్ఐ డీ-1 కాల్వ పూడ్చివేత

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండా సమీపంలో రైతులకు సాగునీరు అందించే కేఎల్ఐ డీ-1 కాల్వ పూడ్చివేతను ఇరిగేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని తండా రైతులు వాపోతున్నారు. గతంలో కాల్వ పూడ్చివేతపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే పరిశీలన చేసి, కాల్వను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించలేదు. రైతులు శుక్రవారం జేసీబీ సాయంతో కాల్వను పూడ్చివేశారు. కాల్వ పూడ్చివేతతో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతాయని గిరిజన రైతులు ప్రవీణ్‌నాయక్, బాబునాయక్, శంకర్‌నాయక్, భాస్కర్‌నాయక్, ధర్మానాయక్, తులసీరాంనాయక్ పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాల్వ పూడ్చి వేసిన రైతులపై కఠిన చర్యలు తీసుకొని, కాల్వను పునరుద్ధరించాలని కోరారు. లేనిచో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని గిరిజన రైతులు పేర్కొన్నారు.



జేసీబీతో కాల్వను పూడ్చివేస్తున్న దృశ్యం

# కూలీలకు కనీస వేతనాలు ఇవ్వాలి

అమరచింత: పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలకు కనీస వేతనాలను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ కోరారు. మండలంలోని సింగంపేటలో శుక్రవారం వ్యవసాయ కూలీలను కలిసి వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ జాతీయ కనీస వేతనాల బోర్డు ప్రతి ఏడాది పార్లమెంట్ ఆమోదానికి పంపాలని, కానీ అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వీటిని గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. 2018లో కనీస వేతనం రోజుకు రూ.375గా సిఫార్సు చేస్తే కేవలం రూ.178 గా ఆమోదం తెలిపారని వాపోయారు. కనీస వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినా తుంగలో తొక్కారన్నారు. అత్యధిక కూలీ హర్యానాలో రూ.350 ఉంటే తెలంగాణలో మాత్రం రూ.300 ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్న వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని కోరారు.



మాట్లాడుతున్న అజయ్

# విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

మదనాపురం: ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు చురుకుగా పనిచేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో అయన సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో మహిళా సంఘాలు, యువకుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం, తోటల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్టాపుల్లో శుభ్రత పాటించాలన్నారు. మునగ, కరివేపాకు, మామిడి, ఉసిరి, జామ, చింత, దానిమ్మ తదితర గృహ అవసరాలకు ఉపయోగపడే పండ్ల మొక్కలను పంపిణీ చేసి నాటించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం, ఎంపీడీఓ ప్రసన్నకుమారి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి 9వరకు చేపడుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత, ఏపీఓ విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం కార్యక్రమాలను ఉద్యమంలా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పార్వతమ్మ, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘనపురం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ పాండునాయక్ అన్నారు. శుక్రవారం కార్యక్రమం నిర్వహణపై ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజు, ప్రత్యేక అధికారులు రమేష్‌నాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు సన్మానం

చిన్నంబావి: నూతనంగా జిల్లాకు వచ్చి, అతి తక్కువ కాలంలోనే విద్యాభివృద్ధికి కృషి చేసిన కలెక్టర్ ఆదర్శ్‌సురభిని కాంగ్రెస్ మండల నాయకుడు కళ్యాణ్‌రావు సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మండలంలోని వెల్టూరులో నూతనంగా భవనాన్ని నిర్మించి పాఠశాల అభివృద్ధికి కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్, ధర్మేందర్, అరుణ్, గంగధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### అమరచింత తహసీల్దార్‌గా రమేష్‌రెడ్డి



అమరచింత: మండల తహసీల్దార్‌గా రమేష్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న రమేష్ రెడ్డిని అమరచింత మండల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న షేక్ చాంద్‌పాషాను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఈమేరకు తహసీల్దార్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, ప్రజలు మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### జీపీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

పాన్‌గల్: మండలంలోని పలు జీపీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, డీవైఎఫ్ఐ నాయకులు శ్రీను డిమాండ్ చేశారు. గిరిజన సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యల గుర్తింపుపై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు రోడ్లపై పారుతూ పారిశుద్ధ్యం లోపించిందన్నారు. దీంతో రోగాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైపులైన్లతో ఇబ్బంది, గ్రామంలో ప్రత్యేక సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, ఉప కేంద్రంలో వైద్య సిబ్బంది రెగ్యులర్‌గా ఉండేలా చూడాలని కోరారు.

### పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

కొత్తకోట రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవీందర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్మికులకు జీతాలు ఇచ్చినప్పటికీ.. నిర్వేన్, కానాయపల్లి, వడ్డెవాట, ముమ్మళ్లపల్లిలో పనిచేసే కార్మికులకు కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికుల కుటుంబాలు పస్తులుండాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొజ్జన్న, తిరుపతయ్య, బాలయ్య, శివరాములు, వెంకటేష్ ఉన్నారు.

### అటెన్షన్ ప్లీజ్



**వర్షాకాలంలోనూ నీటి ఎద్దడి**

వర్షాకాలంలో వాటర్ ట్యాంకర్లతో తాగునీటిని అందించే దుస్థితి ఏర్పడింది. అమరచింత పట్టణానికి మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉండటంతో పది వార్డులకు నీటిని కుళాయిల ద్వారా అందించలేక పోతున్నారు. మిషన్ భగీరథ నీరు నీటి సరఫరాలో అంతరాయంపై అధికారులను ప్రశ్నిస్తే ఎర్రగట్టు వద్ద రిపేరు అంటు సమస్యను దాటేస్తుంటారు. పట్టణంలోని పంప్ హౌజ్‌లోని మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం లేదని తెలిసినా.. వాటి గురించి ఆలోచించడం లేదు. దీంతో మున్సిపల్ ద్వారా అద్దెకు వాటర్ ట్యాంకర్లను తీసుకుని తాగునీటిని అందిస్తున్న పరిస్థితులు దాపరించాయి.

– అమరచింత

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

వనపర్తిటౌన్: వాల్మీకి బోయలు గతంలో ఎస్టీలుగా కొనసాగారని, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణలో భాగంగా వాల్మీకి బోయలను పరిగణలోకి తీసుకొని ఎస్టీలుగా గుర్తించాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్ననాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం బోయలను ట్రైబల్స్‌గా, ఎస్టీలుగానే గుర్తించిందని, రాజకీయ కారణాలతో గిరిజన జాబితా నుంచి తొలగించి బోయలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల మధ్య వాల్మీకి బోయలు నష్టపోయారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని కేసీఆర్ తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేశారని మండిపడ్డారు. వాల్మీకి బోయల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరువతో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో బలరాం, శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి నిధులు ఖర్చు చేయాలి

మదనాపురం: రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులోని సెస్ నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం దుప్పల్లిలో భవన నిర్మాణ, తాపీ కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ద్వారా ప్రభుత్వాలకు రూ.లక్షల కోట్ల ఆదాయం వస్తుందని, అయినా ప్రభుత్వాలు మాత్రం బిల్డింగ్ కార్మికులపై వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో కార్మికుల నిధులు కాజేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 2.91లక్షల కోట్ల బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంపై మండిపడ్డారు. సమావేశంలో భవన నిర్మాణ, తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి రాజు, నాయకులు ఆంజనేయులు, మాసన్న, తిమ్మన్నరెడ్డి, నాయక్, శ్రీకష్ణ, రవి, గోపాల్, మహేందర్, లక్ష్మి, అంజమ్మ, రాజేశ్వరి, శాంతమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిక్సన్

# ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ



కొత్తకోటలో పీఎం, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బీజేపీ, దళిత నాయకులు



పాన్‌గల్‌లో..

కొత్తకోట: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ శుక్రవారం కొత్తకోటలో స్థానిక బీజేపీ, దళిత సంఘాల నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, భరత్‌భూషణ్, సాయిరాం, ప్రేమయ్య, కొమ్ము సురేష్, శ్రీకాంత్‌రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, రామన్‌గౌడ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య, వంగళినాగరాజు, దశరథం అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంతో పాటు గోప్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

అమరచింత: సుప్రీంకోర్టు దళితుల వర్గీకరణపై తీర్పు ఇవ్వడంపై పట్టణంలో శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద సంబురాలు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు బాణాసంచా కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో న్యాయవాది అబ్రహం, కె.విజయ్, అజయ్, ప్రభుదాస్, భాస్కర్, ఐదో వార్డు కౌన్సిలర్ రాజ్‌కుమార్, జాన్, బాలరాజు, చంద్రన్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: దళితుల వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్జపాగ లక్ష్మణ్, మండల అధ్యక్షుడు దండు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గాంధీచౌక్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, రేవల్లి శ్రీను, గాలిపంపు శ్రీను, జానకీ రాములు, కిషోర్ తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘనపురం: మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీలంతా 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి ఫలితం లభించిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో దానయ్య, యాదయ్య, తిరుపతయ్య, రాములు, శేఖర్ పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించమంటే అరెస్ట్ చేస్తారా?

సాక్షి, నెట్‌వర్క్: ఐదేళ్లుగా సర్పంచ్‌గా విధులు నిర్వహించి ప్రభుత్వం నుంచి నిధులు రాకున్నా సొంత డబ్బులు వెచ్చించి అభివృద్ధి చేసినా.. పదవీ కాలం పూర్తయిన నిధులు మంజూరు కాలేదని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. జిల్లావ్యాప్తంగా తాజా మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్ వెళ్తున్నారనే సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ తాము చేసిన అభివృద్ధికి చెందిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరితే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. బిల్లులు కాకపోవడంతో అప్పులు పెరిగి కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు ఆకుల శ్రీనివాసులు, బుచ్చన్న, బాలస్వామియాదవ్, రాములు, నాగేష్‌నాయుడు, నాగరాజు, ఎస్ఐలు మంజునాథ్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో తాజామాజీ సర్పంచ్‌లు

### పిల్లలకు తల్లిపాలే శ్రేష్టం

సాక్షి, నెట్‌వర్క్: అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లి పాలు పట్టించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని డాక్టర్ నిఖిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాహీన్‌బేగం అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం చిన్నరాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎన్ఎం శారద, అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, రాధిక, బాలేశ్వరి, సుగుణాబాయి, మహేశ్వరి, ఆశా కార్యకర్త రాధ తదితరులు పాల్గొన్నారు.

### డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

పెబ్బేరు రూరల్: వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి శుక్రవారం న్యాయమూర్తి శ్రీలత రూ.వెయ్యి జరిమానా, ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారని వనపర్తి పట్టణ ఎస్ఐ జయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివిరాల ప్రకారం.. వనపర్తికి చెందిన సందీప్‌కుమార్, గోపాల్‌పేట మండలంలోని పాలికెపాడుకు చెందిన తిరుపతయ్య, పెద్దమందడి మండలంలోని మనిగిల్లకు చెందిన రాములు, పాన్‌గల్ మండలంలోని రాయిన్‌పల్లికి చెందిన రాజు, బండపల్లికి చెందిన రాములు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వీరిని వనపర్తి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి శ్రీలత వారిలో రాజుకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా.. శుక్రవారం రిమాండ్ పంపించామని ఎస్ఐ తెలిపారు.